## తెలుగుశాఖ, మద్రాసు విశ్వవిద్యాలయం

&

## దుర్గా స్రవంతి (సాంస్కృతిక విభాగం), దుర్గాబాయి దేశ్‌ముఖ్ మహిళాసభ, చెన్నై

సంయుక్త నిర్వహణలో

# "దుర్గాబాయి దేశ్‌ముఖ్ జీవితం, సాహిత్యం, దృక్పథం"

## జాతీయ సదస్సు



**తేది : జూలై 17, 2023**

**వేదిక : తెలుగుశాఖ, మద్రాసు విశ్వవిద్యాలయం, చెన్నై**

ప్రముఖ సంఘసేవకురాలు, సాహితీవేత్త, ఆరాధనీయురాలు అయిన దుర్గాబాయి దేశ్‌ముఖ్ జయంత్యుత్సవ సందర్భంగా మద్రాసు విశ్వవిద్యాలయం, తెలుగుశాఖ మరియు దుర్గా స్రవంతి (సాంస్కృతిక విభాగం), దుర్గాబాయి దేశ్‌ముఖ్ మహిళాసభ, చెన్నై, సంయుక్త నిర్వహణలో దుర్గాబాయి దేశ్‌ముఖ్ జీవితం, సాహిత్యం, దృక్పథంపై ఒక రోజు జాతీయ సదస్సును జూలై 17వ తేదీన నిర్వహించాలని తీర్మానించడమైంది.

## సదస్సు లక్ష్యం

భారతీయ స్వాతంత్ర్య సమరయోధురాలు, భారత రాజ్యాంగ సభ మరియు భారత ప్రణాళిక సంఘ సభ్యురాలు, మహిళా విముక్తి కోసం ప్రజా ఉద్యమానికి శ్రీకారం చుట్టి 1937లో ఆంధ్ర మహిళా సభను అనేక ప్రాంతాలలో స్థాపించిన నిస్వార్థ త్యాగమయి దుర్గాబాయి దేశ్‌ముఖ్.

దుర్గాబాయి దేశ్‌ముఖ్ 1909 జూలై 15వ తేదిన రాజమండ్రిలో కృష్ణవేణమ్మ, రామారావు దంపతులకు జన్మించారు. పది సంవత్సరాల వయస్సులోనే హిందిలో పాండిత్యాన్ని సంపాదించారు. బెనారస్ విశ్వవిద్యాలయం నుండి మెట్రిక్యులేషన్, ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి ఎం.ఏ., ఎల్.ఎల్.బి.లను పూర్తి చేశారు.

దుర్గాబాయి చిన్ననాటి నుండి స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొంటూ మహాత్మ గాంధీ ఆలోచనలకు ప్రతినిధిగా ఎంతో కృషి చేస్తూ, విరాళాలు సేకరించడమేకాక తన చేతులకు ఉన్న బంగారు గాజులను సైతం విరాళంగా ఇచ్చిన మహనీయురాలు. మహాత్ముని ఉపన్యాసాలను తెలుగులోకి తర్జుమా చేసి వాటిని ప్రచారం చేశారు. ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని అరెస్టు కూడా అయ్యారు. 1941 చెన్నైలో ఆంధ్ర మహిళా సభ ఏర్పాటు చేశారు. అలాగే 1941లో ఆంధ్ర మహిళ పత్రికను స్థాపించి, సంపాదకత్వ బాధ్యతలను స్వీకరించారు. 1958లో హైదరాబాదులోను ఆంధ్ర మహిళా సభను స్థాపించారు. ఇలా దేశమంతటా వసతి గృహాలు, నర్సింగ్ హోములు, వృత్తి విద్యాకేంద్రాలు ఇలా ఎన్నో విభాగాలను ఏర్పాటు చేసి తన సేవలను విస్తరింప చేశారు. దుర్గాబాయి దేశ్‌ముఖ్ పేరుతో భారత ప్రభుత్వం తపాల బిళ్ళను కూడా విడుదల చేయడం విశేషమని చెప్పవచ్చు.

దుర్గాబాయి గారికి మద్రాసు నగరంతో ఎంతో అనుబంధం ఉంది. మద్రాసు లా కళాశాలలో బి.యల్. పూర్తి చేసి మద్రాసులోనే ప్రాక్టీసు మొదలు పెట్టి అనేక కేసులు వాదించి ప్రఖ్యాతి చెందారు. నాడు తాను స్థాపించిన ఆంధ్ర మహిళా సభ కార్యక్రమాలు, ఈనాటికీ వారి వారసులు ఎంతో బాధ్యతాయుతంగా నిర్వహిస్తూ ఉన్నారు. అంతేకాక మద్రాసు విశ్వవిద్యాలయం ఆల్మామేటర్‌గా ఉండడం కూడా ఎంతో విశేషం. వారి పేరుతో ఈ మద్రాసు ప్రాంతంలో ఒక జాతీయ సదస్సు నిర్వహించడం ఎంతో సమంజసం అని భావిస్తూ, వారి సేవలను ఒకసారి మననం చేసుకుంటే ఎంతో ప్రయోజనం ఉంటుందనే ఆలోచనే ఈ ఒక రోజు జాతీయ సదస్సు నిర్వహణకు ప్రేరణగా, లక్ష్యంగా నిలిచింది.

దుర్గాబాయి దేశ్‌ముఖ్ “స్టోన్స్ దట్ స్పీక్” పేరుతో (మాట్లాడే రాళ్ళు) అనే పుస్తకాన్ని రాశారు. అలాగే ఆమె అనేక కథలు రాశారు. నవల రాశారు. పత్రికలు నడిపించారు. ఆత్మకథ రాశారు. శతాధికంగా సమాజ సంక్షేమ నివేదికలను సంయోజనాలు, పిల్లలకోసం రేడియో కార్యక్రమాలు, లలిత, సంగీత కార్యక్రమాలు ఇలా దుర్గాబాయి దేశ్‌ముఖ్ జీవితంలో వైవిధ్యమైన పార్శ్వాలు ఉన్నాయి.

బ్రిటిష్ రాజ్ నుండి స్వాతంత్ర్యం కోసం భారతదేశం యొక్క పోరాటంలో మహాత్మాగాంధీ అనుచరలుగా అనేక ఉద్యమాలలో పాల్గొని కీలక పాత్రను పోషించడంతో ఆమెను 1930 మరియు 1933లో మూడు సార్లు జైల్లో పెట్టారు. నవభారత సాంఘిక చైతన్యానికి నిర్వచనంగా దుర్గాబాయి దేశ్‌ముఖ్ నిలిచారు. అటువంటి ఆదర్శ మహిళ దుర్గాబాయి జీవితంలోని వివిధ పార్శ్వాలను అధ్యయనం చేయడమే ఈ సదస్సు ఉద్దేశం.

ఈ సదస్సు దుర్గాబాయి దేశ్‌ముఖ్ జీవితం, సాహిత్యం, దృక్పథం అనే అంశాలకు సంబంధించిన పరిశోధక వ్యాసాలు ఆహ్వానించడమైంది. పరిశోధకులు పై అంశాలతో పాటు దుర్గాబాయి దేశ్‌ముఖ్ వ్యక్తిత్వాన్ని వివిధ కోణాలను ఆవిష్కరించవచ్చు.

**ఉదా॥కు కొన్ని పరిశోధనాంశాలు**

1. దుర్గాబాయి దేశ్‌ముఖ్ – జీవిత విశేషాలు
2. దుర్గాబాయి దేశ్‌ముఖ్ – వ్యక్తిత్వం
3. దుర్గాబాయి దేశ్‌ముఖ్ – సామాజిక దృక్పథం
4. దుర్గాబాయి దేశ్‌ముఖ్ – సామాజిక ఉద్యమాలు
5. జాతీయోద్యమంలో దుర్గాబాయి దేశ్‌ముఖ్ పాత్ర
6. దుర్గాబాయి దేశ్‌ముఖ్ పై గాంధీజీ ప్రభావం
7. సాహిత్యం ద్వారా దుర్గాబాయి సామాజిక సేవలు
8. దుర్గాబాయి పత్రికా సేవలు
9. దుర్గాబాయి దేశ్‌ముఖ్ రాసిన కథలు, నవల మొ॥ రచనలు.
10. దుర్గాబాయి దేశ్‌ముఖ్ భాషా, సాహిత్య, సంగీతాలకు చేసిన సేవలు
11. రాజ్యాంగ సభలలో సహకారం, అవార్డు, స్థాపించిన సంస్థలు

ఈ అంశాలే కాకుండా మీకు అందుబాటులో ఉన్న దుర్గాబాయికి సంబంధించిన సమాచారాన్ని బట్టి పరిశోధనా పత్రాలను రాయవచ్చు.

**ఉదా॥కు కొన్ని ఆధారగ్రంథాలు**

1. The stone that speaketh - Smt. Durgabai Desmukh
2. ధీరోదాత్త దుర్గాబాయి దేశ్‌ముఖ్ – డా. ముక్తేవి భారతి
3. వీరనారి దుర్గ (బుర్రకథ) – నిడమర్తి నిర్మలాదేవి
4. పశ్చాత్తాపం కథ – శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్
5. Platinum Jubilee 2014 - Andhra mahila Sabha
6. లక్ష్మి (నవల) – దుర్గాబాయి దేశ్‌ముఖ్
7. దుర్గాబాయి దేశ్‌ముఖ్ – అక్కిరాజు రమాపతిరావు
8. “దుర్గాబాయి గారి జీవిత చరిత్ర” – నేతి సీతాదేవి
9. చింతామణి – నేనూ – దుర్గాబాయి దేశ్‌ముఖ్ మొదలైనవి.

ఇవేకాక మీ మీ ప్రాంతాలలో ఎంతో మంది కవులు దుర్గాబాయి దేశ్‌ముఖ్ గారిపై వివిధ ప్రక్రియలలో రచనలు చేసి ఉంటారు. వాటిని కూడా పరిశోధన పత్రాలకు ఆధారాలుగా స్వీకరించవచ్చు.


**సూచనలు**

1. మీ విలువైన పత్రాలను జూన్ 30, 2023లోపు 5 పేజీలు మించకుండా A4 సైజులో అను 7 ప్రియాంక ఫాంటు 18, లైన్ స్పేసు 21తో, పేజ్ మేకర్ లో Open file & PDF file ఈ కింది మెయిల్‌కి పంపవలసిందిగా కోరుతున్నాము. **durgabai062023@gmail.com**
2. పరిశోధన పత్రాలు దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ గారికి సంబంధించినవిగా ఉండాలి.
3. ప్రవేశ రుసుము ఉచితం. సదస్సులో పాల్గొన్న వారికి ప్రశంసా పత్రం అందించబడుతుంది.
4. పరిశోధన వ్యాసాలు ISBN నంబరుతో సదస్సు ప్రారంభోత్సవ సభలో ఆవిష్కరించబడుతుంది.
5. ఆర్థిక వనరుల దృష్ట్యా పత్ర సమర్పకులు ఇతర సదుపాయాలు స్వయంగా ఏర్పాటు చేసుకోవాలి.
6. పత్ర సమర్పకులకు సాఫ్ట్ కాపీ పంపించబడును.


పి. జయశ్రీ
పత్రి అనురాధ
దుర్గా స్రవంతి (సాంస్కృతిక విభాగం)ఆంధ్ర మహిళా సభ, చెన్నై

ఆచార్య విస్తాలి శంకరరావు
**సదస్సు సంచాలకులు**
తెలుగు శాఖాధ్యక్షులు,
మద్రాసు విశ్వవిద్యాలయం, చెన్నై

**వివరాలకు:** ఆచార్య విస్తాలి శంకరరావు (సెల్: 9445203041),
డా. పాండురంగం కాళియప్ప (సెల్: 9701869674),
డా. మాదా శంకరబాబు (సెల్: 7200685477)
పి. జయశ్రీ, (సెల్: 9884893503)
పత్రి అనురాధ, (సెల్: 9445330078)

**తెలుగుశాఖ, మద్రాసు విశ్వవిద్యాలయం**

**&**

**దుర్గా స్రవంతి (సాంస్కృతిక విభాగం), దుర్గాబాయి దేశ్‌ముఖ్ మహిళాసభ, చెన్నై**